విజయనగర పుట్టుపూర్వోత్తరములు 1-40

బసవపురాణకథాసారము 40-62

Restored in 1943-43 from a Ms of Mackenzie Collection No 15.6.28 by Sri K. Seshacharlu Temporary Copyist

1 శుభమస్తు॥—. పూర్వం వెయ్యిసంవత్సరాలకిందట పంపానదీతీరమందు వాసంగా వుండే మాధవస్వామి అనే బ్రాహ్మణుడు నాలుగు వేదాలు, నాలుగు శాస్త్రాలున్ను ఇదిగాక అనేక గ్రంథాలు సకలము చదివి అనేకదినాలు సంసారములో వుండేటప్పుడు వక దినం భార్య వచ్చి మీరు సర్వజ్ఞులై తీరి, మీకు తెలియని విషయం వకటి లేదే, మనకు ఈ దారిద్ర్యం యేందు నిమిత్తం నిలిచివుంది, ఇది పోయ్యేటట్టుగా మీరు భగవంతుని గూర్చి తపస్సు చేస్తే మనకు ఈ దారిద్ర్యం పోతున్నది అని చెప్పినందుకు అదే ప్రకారంగా గాయత్రిని గూర్చి తపస్సుచేస్తే మనకు అష్టైశ్వర్యాలు వచ్చును అని ఆలోచన చేసి విశ్వరూపం వచ్చేటందుకు శ్రీవిద్యలు వేరు వేదవిద్యం చేసుకొని అవతల జగదీశ్వరి అయినటువంటి అమ్మవారిని గూర్చి బహుదినములు తపస్సు చేస్తూ వున్నారు. యెన్ని దినములకు అమ్మవారికి దయరాక ఈయనకు ప్రసన్నురాలు కాక వుండెను.

ఆవల ఈయన తామిరా ఈ శాస్త్రాలు అంతా మనస్సు అరచేతిలో వుండే వెలగపండును చూపించినట్టుగా చెప్తూ వున్నవే. ఇది యేమి నాకు ఫలించక పోయెను. అని మంత్రలోపం యేమైనా వచ్చెనేమో అని మళ్లీ పన్నెండు సంవత్సరాలు దీక్ష చేసి శ్రీచక్రం యంత్రాధారం చేసి ఆ యంత్రమందు అమ్మవారి త్రికాలాలయందున్ను పూజ చేస్తూన్ను ఆమెను గూర్చి తపస్సున్ను చేస్తూ వచ్చెను. యెన్ని దినాలకు అమ్మవారికి ద
2 యరాక పోయెను. స్వప్నయందు అయినా దర్శనం ఇవ్వక పోయెను. ఈ ప్రకారం పన్నెండు సంవత్సరముల దీక్ష సమాప్తి అయినది. యెన్ని నియమాలు చేసినప్పటికిన్ని అమ్మవారు దర్శనం ఇవ్వక తన దారిద్ర్యమున్ను పోగొట్టక పోయినందున చేతనున్ను, తాను తపస్సు చేయుట నిమిత్తమై బుగుం బహు విస్తారమైనందుచేతనున్ను బహు ఖిన్న సంతాప్తుడై ఈ వేదశాస్త్రాలు అన్నిన్ని అప్రమాణాలు అని, మంత్రశాస్త్రం...

గా మనిన్ని, ఇటువంటి అప్రమాణమైన గ్రంథములు వుంచుకుంటే మనవవే వే అందరున్ను
మోసపోతూ వున్నారని ఆ పుస్తకాలను తీసుకొని ఆశ్రీచక్రయంత్రాన్ని తీసుకొని అరణ్యాలలో
కి పోయి అక్కడ చితి పేర్చి, ఆ చితి మీద శ్రీచక్రయంత్రాన్ని వుంచి ఇది భస్మం చేసి ఆవతల
తాను పుస్తకాలతో కూడా అగ్నిప్రవేశం చేతామని ఆలోచన చేసి ఆ చితి మీద శ్రీచ
క్రయంత్రాన్ని వుంచి అగ్నిహోత్రాన్ని ప్రజ్వలింప చేసెను.

ఆ యంత్రం సగం కాలక ముందే ఆ జగదీశ్వరి అయినటువంటి అమ్మ
వారు సగం కాలిన కాలని వస్త్రాలతో కూడా ఆ చితి మీద కనిపించి అతి భక్తపరాధీనురాలు
గనుక తన భక్తుడైన మాధవస్వామిని పిలిచి ఓరే వెర్రి బాలు నిర్బంధం చేస్తున్నావు. నీ
కు సకల వేదార్థాలు తెలుసును, సకల శాస్త్రార్థాలు తెలుసును, ఇది కాక లోకోపకారా
ర్థమైన నిబంధన గ్రంథాలు చేసినావే. ఇంత మాత్రమైనా నీకు తెలియలేదే. నీ నిర్బంధం
చేత మనకు ఫలమేమి, అని ప్రసన్నురాలు అయ్యేవరకు అప్పుడు శ్రేష్ఠంగా ఆ మాటలు చ
౨౫ ల్లాపిరి అమ్మవారికి ప్రదక్షిణం చేసి అనేక నమస్కారాలు చేసి, [illegible]క ముయందు యేమే
స్తోత్రాలచేత స్తోత్రం చేస్తే అమ్మవారు ప్రసన్నురాలు అయినారు. అటువంటి అనేకవిధ
స్తోత్రాలచేతను అంజలి బంధం చేసుకొని స్తోత్రం చేసినాడు.

ఆ కాలమందు అమ్మవారికి మహాదయ వచ్చినప్పుడు అంతా తెలిసినవా
డవయి తిరిగి, యందుకు ఇంత మూర్ఖం చేస్తివి. అని అడిగెను గనుక మాధవస్వామి
మ్మవారి తోటి మీకు నాయందు ఇంత అనుగ్రహం వుండేటప్పుడు యెన్ని దినాలు తపస్సు
చేసినా మీకు నాయందు యెందుకు కృప లేకపోయెను. నా యొక్క దారిద్ర్యవిశేషం యేలాగ
య్యేనా పోతిరి. అని ఈ ప్రకారంగా అడిగే వరకు అప్పుడు అమ్మవారు నవ్వుతూ ఇదివరకు నన్ను
వెతికి తీయక పోయినదా, నీకు ఈ జన్మమందు దారిద్ర్యం యేల పోదంటే నీకు [illegible]

మందు వఖరి ప్రాయమందైన వకకబళం అయిన భగవదర్పితం చేయకపోయినందువల్ల
ను ఈ జన్మమందున వు సాక్షాత్ భగవదంశమైన పుట్టినకన్నీ నీవు చేసిన తపఃఫలం నీకు సిద్ధిం
చకపోయెను. లోకమర్యాద పూర్వజన్మమందు చేసిన సుకృతదుష్కృతములు ఈ జన్మమం
దు అనుభవించేటట్టుగా సకల పురాణాలున్ను, సకల ధర్మశాస్త్రాలున్ను చెపుతూ వున్నవిగ
నుక తపస్సు నీకు సిద్ధించలేదు, అయితే ఈ మంత్రశాస్త్రాలు ఈ విధమంగాను పాపనివృత్తి
ఇన్ని దినములకు, ఇన్ని సంవత్సరాలకు సిద్ధిస్తూ వున్నది అని చెపుతూ వున్నవి. వేదాలు ఆ
ప్రకారంగానే చెపుతూ వున్నవి. ఇవి అంతా ఇకను అప్రమాణం కావలెనని అని అడిగితే
అప్పుడు ఆ మహావారు ఒక ఉత్తరం చెప్పెను. వేదశాస్త్రాలు మంత్రశాస్త్రాలున్నూ ఏది అప్రమా
4 ణాలు కావు ప్రమాణమనే మెప్పుడున్ని భగవదాజ్ఞ, వేదశాస్త్రవిదులు వేదశాస్త్రానుసా
రంగా నుండేటట్టు వారికి ఒకనాటికి అశ్రేయస్సు రావలసినది లేదు.

అయితే నేను చేసినటువంటి తపఃఫలము యెన్నడు నాకు సిద్ధిస్తూ వున్నది,
అని అడిగితే నీకు ఈ జన్మమందు ఈ దారిద్ర్యం పోవలసినది లేదు, జన్మాంతరమందు అష్టైశ్వర్యము
లున్ను, సకలవైభవములున్ను అనుభవించబోతూ వున్నావు, ఈ తపస్సు యెన్నటికి వ్యర్థము కాదు,
అని ఈ ప్రకారంగా ఆ మహావారు దయచేసి అంతర్ధానమైనవెనుక ఆ మాధవస్వామివారికిన్ని ఆ జగదీ
శ్వరి యొక్క కృపాకటాక్షం వల్లను అంతఃకరణం పరిశుద్ధం అయి విషయాసక్తి లేక కేవలం వేదాం
తం విచారం చేతను విరక్తుడై ఈ సకలమైనటువంటి ఆశ్రమాల్లోకెన్ని ఉత్తమమైన పరమహంసా
శ్రమం ఆశ్రయించి ఆపంపానదతీరమందు వుండేటటువంటి ఒక ఆశ్రమమందు తపస్సు చే
స్తూ వుంటూ లోకానుగ్రహార్థమై సకలమైనటువంటి నిబంధనగ్రంథములున్ను, వేదాంతశాస్త్రము
లు అనేకగ్రంథములున్ను చేస్తూ కేవలం ఆనందస్వరూపమైన భగవంతుని ధ్యానం చేస్తూ ఈ ప్రకా
రంగా కొన్ని దినాలు వుండెను. ఆ కాలమందు ఆయనకు సకలమైనటువంటివారున్ను [illegible]

ద్వాదికున్నైల గనుక వీరికి నామధేయం విద్యారణ్యస్వాములవారు అని నామధేయం చేసినారు.—

ఆయన తపస్సుచేసే కాలమందు ఆ విజయనగరం యొక్క ప్రభువుకు జ్ఞాతి
యైన కృష్ణరాయలవారి .. డు బుక్కదేవుడనే చంద్రవంశపు రాజు దేశభ్రష్టుడై యక్కడ
5- వుండేటందుకు చోటులేక శ్రీస్వామివారి యొక్క ఆశ్రమందగ్గర 'వకచిన్నపాక వేసుకొని పిల్ల
లతోకూడా అక్కడ వుండి యీ విద్యారణ్యస్వామివారికి క్షీరాలు ఇస్తూ బహుయును ప్రార్థన చేస్తూవుం
డేవరకు స్వామివారి కిదయ వచ్చెను. ఈ ప్రకారంగా కొన్నిదినములు యిట్లా వుండగా ఆ విజ-
యనగర దేశానకు ప్రభువు అయినటువంటి రాజు స్వర్గస్థుడైనవెనుక రాజుకు కుమారుడు లే
నందుచేత మన్నురాజ్యాధికారం యవరికి ఇత్తాము అని రాజుగారి మంత్రులు యాలోచనచేసి
రాజుగారికి జ్ఞాతులు బహుమంది వుండిరి గనుక యెవరిని ప్రభువుగా చేసేటందుకు తోచక
ఆలోచన తెలియక ఆ నగర పొత్తులో వుండేటటువంటి భగవంతుడైన విరూపాక్షేశ్వరు
నికి ప్రార్థన చేసి ఈశ్వరుడు మనకు యవరిని నిబంధన చేస్తూ వున్నాడో వారు మన
కు ప్రభువులు అని ఆ ఈశ్వరుని సన్నిధానమందు అందరు సాష్టాంగం చేసినారు

అప్పుడు వక మంత్రికి ఈశ్వరుడు వృషభారూఢుడై సకల వైభవటువంటి ప్ర
మథగణాలతోకూడా జగదీశ్వరుడు రాత్రి యెటువంటి అమ్మవారితోకూడా స్వప్నములో దర్శనం
ఇచ్చి మీరు రాజును నిర్ధారణ చేయ వలెనని మీరు నన్ను ప్రార్థన చేస్తిరి గదా, ఇప్పుడు
పట్టపు యేనుగును వెనకగా అలంకరించి చతురంగబలముతోకూడా ఆ యేనుగు కుంభస్థలమం
6 దు పూర్ణకలశమును వుంచి యేనుగ తొండమునందు పుష్పమాలిక వుంచి ఆ యేనుగ
గనుక యెక్కడికి పోవుచున్నదో అక్కడికి కూడా పోతూ వుండండి. ఆ యేనుగ యే పురుషుడికి
కుంభస్థలమందు పూర్ణకలశంచేత అభిషేకం చేసి ఆ పుష్పమాలిక కంఠమందు వేస్తూ వున్న
దో ఆయనను మీరు రాజుగా చేసుకొని ఆయనయొక్క ఆజ్ఞలలో వుండవలెను

ముందు చెప్పినందుకు ఆ మరునాడు మంత్రి సేనాపతి కరణము మంత్రులతో నున్ను, ఇంకా కొంతమంది పెద్దమనుష్యులతో నున్ను చెప్పి భగవంతుడు తమమీద అనుగ్రహించేసినాడు దైవ ప్రకారము మనకు కావలసినది అని నిశ్చయించేసుకొని అక్కడనుంచి చతురంగ బలాన్ని సిద్ధంగా వుండుమని ఆజ్ఞాపించి ఆ పట్టపు యేనుగను అలంకరించి దాని యొక్క కుంభస్థలమునందు పూర్ణకలశాన్ని వుంచి దాని హస్తమందు పుష్ప మాలికను వుంచి రాజవీధులలో రాజుగారి జ్ఞాతులను అందరిని అలంకరించుకొని వుండుమని ఆజ్ఞాపించి యేనుగను విడిచిపెట్టిరి గనుక ఆ పట్టపు యేనుగ తన అలంకరించుకున్న రాజకుమారులను చూస్తూ నున్న చక్కగా విద్యారణ్యస్వాములవారు యే ఆశ్రమమందు తపస్సు చేసుకుంటూ వున్నారో ఆ ఆశ్రమందగ్గరికి వచ్చి అక్కడ వుండేటటువంటి ఆ స్వామి వారికి తన కుంభస్థలమందుండేటటువంటి పూర్ణకలశాన్ని తన హస్తంచేత తీసుకొని అభిషేకం చేసి తన హస్తమందుండేటటువంటి పుష్ప మాలికను కంఠమందు వేసి ఆయనను హస్తంతో యెత్తుకొని తన కుంభస్థలమునందు

7. కూర్చుండపెట్టుకొని చక్కగా విజయనగరానికి తోడ్కొని తెచ్చెను.—

ఏనుగతో కూడా వచ్చిన చతురంగబలమున్ను ఆ రాజు మంత్రులున్ను భగవంతుడు మనకు శ్రీ విద్యారణ్యస్వాముల వారినే ప్రభువుగా యేర్పరచినప్పుడు వీరే మనకు ప్రభువులు, వీరి యొక్క ఆజ్ఞ మీరక వుండవలసినది. అని అందరు కూడా శ్రీస్వామి వారి పాదపద్మములకు నమస్కారము చేసి వారితో కూడానే ఆ విజయనగర పట్టణానికి తోడ్కొని పోయిరి. ఆ కాలమందు శ్రీ స్వామి వారున్ను మనం ఈషణాత్రయములను వర్జించి విరక్తులమై సన్యాసాశ్రమాన్ని ఆశ్రయించి ఆ ఆశ్రమమందు తపస్సు చేస్తూ వుంటే ఈ తపోవిఘ్నార్థమై ఈ రాజ్యం మనకు వచ్చెను. మనకు ఏమి తోచిన ఇది త్రోసివేసినా మన్ను మనవుల విడిచిపెట్టేటట్లు వుండలేదు, మనము కావలెనని యెన్ని సంవత్సరములు ఉంటే

స్సు చేసినా అపుడు లాభాన్నం లేక పోయెను. ఇపుడు ఈ సన్న్యాసాశ్రమమందున రాజ్యాధిప
త్యం వచ్చె నాకు. ఏమి దోషమిద్దె మీరందరు మొక్కిన వారు చూడా వినయంబు పెట్టెట్టుకొని ప్రాప్తమాత్ర
మాన్ని స్వీకరించిన నాకు ఈ సంసారధర్మం ఎక్కడనుంచి వచ్చెను. దీనికి భగవంతుడు ఏకారం
తాను వేరొక తిరెందని ఆయన మీద కూర్చుండి భగవంతుడ్ని ధ్యానంచేసే వరకు అజన
రక్షణ అయిన వాలు వంటి ఆ మొదటి వారు దర్శనం ఇచ్చి నీవు పూర్వాశ్రమమందున సుకుమార బహు
తపస్సు చేసినావు. నీవు అపుడు నీకు జన్మాంతరమందు సకల భాగ్యాలు రాజ్యాధికారం మొదలైన
౮ ఐశ్వర్యాదులు నీకు జన్మాంతరమందు కలిగేటట్టు తానిచ్చిని, గనుక నీవు ఆ పూర్వాశ్రమము
నిలిపి చిన సన్న్యాసాన్ని స్వీకరించినావు గనుక ఈ ఆశ్రమమే జన్మాంతరం ఆయెను.

అందుచేత నీవు యిపుడు అజ్ఞానమున్న ఈ రాజ్యాధికారం మొదలైన ఐశ్వర్యాలున్ను
అనుభవించవలసినది. లోకమందు [illegible] గదా దుచేతకు పుట్టబద్దలు వంటి పశువులు ఎట్లా
పురుషుడికి స్వాధీనంగా వచ్చునో, ఆ ప్రకారమే ఈ పురుషుని యొక్క ఆజ్ఞానుసారంగా అం
దరు వుండవలసినది గాని ఈ శత్రురాజ్యాను అతిక్రమించిన దుర్జన వారు ఏరు. కాగా నీవు యిపు
వజ్జీవం ఇచ్చిన ఈ రాజ్యాధికారమందు వుండేది మాత్రమే కాని నీకు రాజ్యాధికారం చేసినం
దువల్లను ఏక పుణ్యపాపాలు నిన్ను అంటవలసినది లేదు. అయితే నేను సన్న్యాసిని. నేను సంన్యా
సనమందు కూర్చుండి రాజ్యం ఎట్లా చేసేది తాకరాని సువర్ణం మొదలైనవి ఎట్లా తాకేది.
ఇందుకు తమరు ఏమి అనుగ్రహం [illegible] చేస్తారో ఆ ప్రకారం నడుచుకుంటూవున్నాను. అని చె
ప్పి అపుడు నీకు ఏమి వడుగు ఈ రాజ్యా[illegible]ంత అంగీకరించమని చెప్తూవున్నదో ఆ పురుషుడికి రా
జ్యాధికారం ఇచ్చి నీవు వేదాంత విచారం చేసుకుంటూ ఆ విజయనగరం [illegible] ఏకమతము
లో వుండు కాని పై వర్తమానం విచారించుకుంటూన్ను ఈ ప్రకారం నా వుండే నీకు ఈ ర
ాజ్యం వల్ల వచ్చిన సుఖదుఃఖాలు నిన్ను అంటవలసినది లేదు.

౯ అని ఈ ప్రకారంగా (ప) సన్నిధానపై ఆ జగదీశ్వరి అయిన ఈ వెంకట అమ్మవారు అంతర్ధానమై పోయెను. ఆదే ప్రకారంగా ఈశ్వరుడున్ను దర్శనం ఇచ్చి దేవి అమ్మవారు చెప్పిన ప్రకారం చేయవలసినది. లోకమందు ఈ ప్రసిద్ధి వుండవలసినది. దైవాజ్ఞ అతిక్రమించిన వాడు లేడు. వకుడు దానివల్ల పరలోకప్రాప్తి లేదు, అని చెప్పి అంతర్ధానమై పోయెను. అవతల శ్రీ స్వామివారున్ను దైవాజ్ఞ అతిక్రమించిన వారు యెవరూ లేరు. మనము సంసారమందు వుండేటప్పుడు ఈ రాజ్యాధికారాలు లేక ఈ సన్యాసాశ్రమమందు వచ్చెను. ఇది దైవ యత్నంచేత వచ్చినపుడు మనము ఆ భగవదాజ్ఞ యే ప్రకారంగా వున్నదో ఆ ప్రకారం వుండి ఈ వ్యవహారమందు మొక్కవలెను ప్రయాణాలు వుంచక నడుపవలెనని నిశ్చయము చేసుకొని చక్కగా ఆ విజయనగరానకు చతురంగ బలము తోకూడ వచ్చెను. ఆ పట్టణం లోకి పోయి ఆ రాజు గారి యొక్క గృహము లో ప్రవేశించి. ఆ రాజు యొక్క సభలో సింహాసనమందున్ను కూర్చుండెను.

ఆ కాలమందు మంత్రులున్ను సేనానాయకులున్ను ఇదిగాక వ్యవహారమందు వుండే పెద్ద మనుష్యులున్ను అప్పుడు యథా శాస్త్రంగా పట్టాభిషేకము చేసి సకలమైన బిరుదు వస్త్ర శాస్త్రములు మొదలైన చిహ్నములు పెట్టి స్వామీ మీ యొక్క ఆజ్ఞలో వుండే వారము. మీరు యేమి ఆజ్ఞాపిస్తే ఆ ప్రకారం నడుచుకుంటూ వున్నాము. అని చెప్పినందుకు అప్పుడు శ్రీ
౧౦ స్వామివారు అదరి లోతమఠ ఆశ్రమం వద్ద తిమ్మదేవుడు అనే టువంటి వక రాజువున్నాడు. ఆ రాజున్ను ఈ స్వామి భక్తుడైన రాజు కుమారుడు, ఆయనను వెంటబెట్టుకొని రమ్మని. ఆజ్ఞాపించిరి. అప్పుడు కొందరు పెద్ద మనుష్యులను పంపించి ఆ తిమ్మదేవుణ్ణి పిలుపించి శ్రీ స్వామి వారి దర్శనం చేయించిరి. అప్పుడు శ్రీ స్వామి వారున్ను బహు సంతోష పడి ఆ తిమ్మదేవున్ని పిలిచి నేను అనేక సంవత్సరము ఆ మ్మవారి కొరకు తపస్సు చేసినరకు ఈ రాజ్యాధికారం మొదలైన టువంటి వైభవాలు అన్నిటి నిన్ను నేను సన్యాసాశ్రమం

కరించవలెనని అమ్మవారందయచేసెను. ఈ అధికారం నేను చేయకూడదు. అమ్మవా
రి యొక్క ఆజ్ఞను మన్నించేయవలెను. ఇందుకు నీవు ఈ రాజుకు జ్ఞాతివి. ఇది నాకు బహు
దినములనుంచి నాకు శుశ్రూష చేస్తూ వున్నందు చేతను నీకు సకల ఐశ్వర్యములు ప్రాప్తమై
వలె. నీవు నా యొక్క ఉపాస్య దైవమైన అమ్మవారి యొక్క మంత్రమును ధరించి ఈ సింహాస
నమందు కూర్చుండి ఈ రాజ్యాధికారం చేసుకుంటూ వుండి చేసిన కార్యాలు నాతో చెప్తూ వు
న్న. ఈ ప్రకారం స్వామి భృత్య న్యాయంగా వుండి వస్తూ ఉంటే నా నీ యొక్క సంతతియం
11 త పర్యంతం వుంటూ వున్నదో అంత పర్యంతము నీకు ఈ రాజ్యాధికారం వుండేటట్లు చాను
న్ను. నీ యొక్క వంశమందు భగవద్భక్తులు కలిగినటువంటి పురుషులు పుట్టేటట్లుగా
మన్నా. ఆ భగవంతుడు అనుగ్రహించేస్తున్నాడు.

అని ఈ ప్రకారంగా చెప్పేవరకు అప్పుడు ఈ తిమ్మదేవ మహాప్రభు
వారి లోత వారు యే ప్రకారంగా ఆజ్ఞాపిస్తున్నారో ఆ ప్రకారం నడుచుకుంటూ
న్నానని చెప్పెను. అవతల మంత్రులను పిలిచి నేను సింహాసనమందు కూర్చుం
డి అధికారం చేసేదియుక్తము గాదు. అధికారమందు ఈ యనను వుంచి విచారించుకుం
టూన్నానని చెప్పి వారిని అందరిని సమాధానం చేసి మంచి దినం వకటి చూచి వక శుభము
హూర్తమందు తిమ్మదేవుణ్ని సింహాసనమందు కూర్చుండబెట్టి ఆయనకు తిమ్మ
దేవరాయలు అనే పేరు పెట్టి యథాశాస్త్రంగా పట్టాభిషేకం చేయించి అమ్మవారి యొ
క్క వారి మంత్రోపదేశం తిమ్మదేవరాయలు చేత ఇచ్చి ఆయనను రాజ్యం విచా
రించుకొమ్మని చెప్పి తాను వక మఠం కట్టించుకొని ఆ మఠములో వేదభాష్యము చేసుకుం
టూ, మధ్యాహ్నాలమందు కరపాత్ర భిక్ష పన్నెండు ఇండ్లలో తీసుకొని అది మఠమందు
భోజనం చేసుకొని సర్వదా భగవంతుణ్ని ధ్యానం చేసుకుంటూ వున్నవుండెను.

సత్పురుషులయొక్క సేవ చేసినందుచేతను మనకు ఈ సకలమైన విశ్వ
12 ములు ప్రాప్తమయినది. ఆ విశాతి మద్దిదేవరాయలున్ను ఆదేశమందు ప్రభుత్వం చేసుకుం
టూన్ను. తాను పూర్వం శ్రీ స్వామివారియొక్క ఆశ్రమమందు వుండేటప్పుడున్ను
శ్రీస్వామివారికి యేప్రకారంగా శుశ్రూషచేస్తూనవృత్తి వుండేనో ఆదేప్రకారంగా
స్వామివారిదగ్గరికి సాయంప్రాతఃకాలములయందు వారిదగ్గరకు పోయివందనాలుచేసిరా
జతంత్రాలు యావత్తు వారికి శ్రుతపరచి యేప్రకారంగా ఆజ్ఞాపిస్తూనారో ఆజ్ఞ
లో వుండుకొని సకలమైనదానధర్మాలుచేస్తూన్ను, బ్రాహ్మణులకు అగ్రహారాలు ఇచ్చి తా
మ్రశాసనాలు వ్రాసి ఇచ్చి ఈప్రకారంగా బ్రాహ్మణులను సంతోషపెడుతూ కొన్నిదేశ
ములను జయించి ఆదేశాలు స్వీకరించుకొని దానివల్లన వచ్చే పదార్థం సంపాద్యం చేసి
పూర్వం వుండే దేశముకంటె రెండు అంతలదేశం స్వాధీనం చేసుకునేవరకు పూర్వీకరాజులక
ట్టించిన పట్టణము వారియొక్క చతురంగబలములకు చాలకపోయినందున అపుడు
శ్రీస్వామివారి సన్నిధికి వచ్చి ఆ తిమద్దిదేవరాయలు అపుడు వకటుత్తరం చెప్పెను.
మహాప్రభో, ఈ పట్టణము తమయొక్క కొల్వువారలకు చాలదు,
తమకుయుక్తమైన ప్రదేశమందు విశాలమైన వక పట్టణం కట్టించి తమరు ఆ పట్టణము
నకు నామధేయం చేసి ఆపట్టణములో సకలమైన రాజకార్యాలు నడిచేలాగున అను
గ్రహించేయవలెనని ప్రార్థన చేసెను గనుక అపుడు ఆ తిమద్దిదేవరాయలను చూచి ఈ
దేశములు జయించెను, ఇంతబలపరాక్రమము కలవాడు కాబోవుచున్నాడు అని.
13. ఆయనకుతగిన పట్టణము వకటి ఈ దేశములో కట్టించవలెనని యోచన చేసి ఆ కాల
మందు సకల వర్ణాశ్రమాలున్ను, సకల లోకాలకున్ను పూజనీయులైవుండే శ్రీవ్యాసు
లవారి ధ్యానం చేసే వరకు అపుడు వ్యాసులవారున్ను [illegible]

అప్పుడు స్వామి వారున్ను వేంచేసి వారికి సకల మర్యాదలు చేసి వకనవ
రత్నఖచిత సింహాసనమందు వారిని కూర్చుండబెట్టి అంజలిబంధం చేసుకొని వ్యాసు
లవారితో నాకు మనోరథం వకటి వున్నదని తమరు దయచెయ్యవలసినదని ప్రార్థనచే
సేవరకు వ్యాసులవారున్ను నీ కోరిక యేమో అది చెప్పితే ఆ ప్రకారం చేస్తానని చె
ప్పిరి. స్వాములవారున్ను నాయొక్క కోరిక మరేమిలేదు. నాకు కావలసినటువంటి
ర్థం యేమో అది తమ అనుగ్రహం చేతనంతా వుండనే వున్నది. అయితే వక కోరిక మాత్రం
తమరు చక్క చేయవలసినది. మా తపోసంగా వక పట్టణం కట్టించి ఆ పట్టణములో రాజస
భయందు సింహాసనము వుంచి ఆ సింహాసనమందు యే రాజు కూర్చుంటాడో ఆ రాజు
కు నాలుగు సముద్రముల మధ్యనుండు దేశాలు వంటి రాజులున్ను కానుకలు ఇచ్చేటు
ట్లుగా చేయవలెనని వున్నది. ఇందుకు ఈ ప్రకారం యే కాలమందు పట్టణము
శంఖుస్థాపనం చేస్తే అవునో ఆ కాలం వకటిని పరీక్షచేసి ఆజ్ఞాపిస్తే పట్టణముక
ట్టిస్తూన్నాను. ఈ పట్టణానకు యేమి నామధేయం చేయమంటే ఆ నామధేయం చేస్తూవున్నా
మని ఈ ప్రకారంగా చెప్పేవరకు అప్పుడు వ్యాసులవారున్ను వక కాలాని పరీక్ష చేసి విజ
4 యమనే మహూర్తమందు నీవు శంఖుస్థాపనం చేసినట్టు ఆయనా ఆ పట్టణము ప్ర
ళయకాలము వచ్చినప్పటికి అది పాడు అయ్యేదిలేదు.

అదిగాక సకలదేశములున్ను జయించే నిమిత్తమై పట్టణము కట్టవ
లెనని చెప్పితివి గనుకనున్ను విజయమను మహూర్తమందు శంఖుస్థాపనం చేసుటచే
తనున్ను విజయనగరమనే నామధేయం చెయ్యవలెను అని చెప్పిరి. అయితే నాకు ఆ మహూ
ర్తమయ్యేటట్లు తెలుస్తున్నదంటే ఆ దినంనాడు సకల లోకాలు అతలకుతలమయ్యే
టట్టుగా వక శంఖును పూరిస్తూన్నాను ఆ ధ్వని వచ్చేయప్పుడు వినిపిస్తున్నదో

దు శంఖుస్థాపన చేయుమని చెప్పి అంతర్ధానమై పోయిరి. స్వాములవారున్ను అదే ప్రకారం ఆ కాలాన్ని నిరీక్షిస్తూ సకలసామగ్రులు సిద్ధం చేసుకొని వుండెను.

ఇంతలో ఆ ముహూర్తమున్ను సమీపించెను. వీరున్ను కాచుకొని సిద్ధంగా వుండిరి. ఇంతలో వక జంగం వారు వక బూరుగ శంఖాన్ని పూరించెను. అదే సమయమనుకొని అక్కడ శంఖుస్థాపన చేస్తూ వుండగానే వ్యాసుల వారున్ను శంఖాన్ని స్థాపించిరి. ఆ ధ్వని వినిపించెను. ఆ ధ్వని సకల లోకాలకున్ను భయంకరంగా వుండెను. బహుమంది జనులు మూర్ఛాక్రాంతులై పడిరి. అప్పుడు స్వాముల వారున్ను ఇది వ్యాసుల వారు
15. చెప్పిన ముహూర్తమనుకొని పూర్వం స్థాపన చేసిన శంఖును మళ్లీ పెల్లగించి మళ్లీ స్థాపన చేసి పట్టణం కట్టించి ఆ పట్టణానకు విజయనగరమనే పేరు పెట్టి అక్కడ రాజ్యపాలన్ని శాశ్వతముగా వుండేటట్టు కట్టించి ఆ రాజసభలోన వక రత్నఖచిత సింహాసనం వుంచి ఆ సింహాసనమందు తిమ్మదేవరాయన్ని కూర్చుండబెట్టి ఆయనకు సకలమైన ఐశ్వర్యాల్నిచ్చి అమ్మవారిని ప్రార్థన చేసి నవనిధులున్ను ఆ తిమ్మదేవరాయలకు అధీనంగా వుండేటట్టు చేసి తాను పూర్వం వున్నట్టుగా వక మఠం కట్టించుకొని ఆయన తపస్సు చేసుకుంటూ వుండెను.

ఆ తిమ్మదేవరాయలున్ను సకల వ్యవహారాలు చేసుకుంటూ సకలమైన దానధర్మాలు చేస్తూన్ను బహుకీర్తి సంపాద్యం చేస్తూ ఈ ప్రకారంగా వుండెను. కొన్ని దినములు గడిచెను. ఇంతలో శ్రీస్వామి వారి లోపట్టణము కట్టబెండుకు ముహూర్తం పెట్టి వుంటిమి అది యేమైన దాటుచు వచ్చామని వ్యాసుల వారున్ను శ్రీస్వామి వారి వద్దకు వచ్చిరి. స్వామి వారున్ను వారికి మర్యాదలు చేసి అంజలిబంధం చేసుకొని నిలుచుకొని వుండిరి. అప్పుడు వ్యాసుల వారు నేను చెప్పిన ప్రకారమే శంఖుస్థాపన చేసినావా అని అడిగితే మీరు పెట్టిన ముహూర్తానకు క్షణం ముందర వక శంఖధ్వని వినిపించినందున

రుపెట్టిన నామ నాము తోమని శంఖుస్థాపనంచేసినాను. మరికృష్ణానకు మీరుచేసిన వర్ధ్యానిని
16 పర్వతి. అవతల ఇదే ఆవిజయనామ నాము తోమనుకాని స్థాపనచేసిన శంఖును పెళ్లగించి
మళ్లీ శంఖును స్థాపనచేసి పట్టణాంకట్టించినాను. ఈ నామ నాము తోమందు స్థాపనంచేసి
నందుకు ఏమి ఫలము అని అడిగితే అప్పుడు స్వాములవారున్ను ఈ నామ నాము తోమందు
శంఖును స్థాపనంచేసినందుకు కొన్నిసంవత్సరాలు అయినవకదినం కంటె వకదినం ఉద్ధృ
యంగా వుండ వలసినది. అయితే దేవుళ్ళ నామ నాము తోమందు శంఖువును పెళ్లగించి స్థా
పనంచేసినందుకు గనుక వేయి నూరుసంవత్సరాలు అత్యుద్ధృయంగా వుం ది. వేయినూరుసంవత్సరా
లు పాడుగా వుండేది, మళ్లీన్ని వేయి నూరుసంవత్సరాలు ఉద్ధృయంగాను, వేయినూరు సంవత్సరా
లు పాడుగా ఈ ప్రకారంగా యెప్పటికి వుండేది. అని చెప్పి అంతర్ధానమై పోయిరి|| --

అవతల స్వాములవారున్ను భగవత్సంకల్పం వకయుత ప్పించగలరా అని
మనస్సుకు సమాధానం చేసుకొని సుఖముగా వుండిరి. ఈ ప్రకారంగా శ్రీ స్వాములవారు క
ట్టించిన విజయనగరములో సకల వ్యవహారములు చేసుకుంటూ, సకల ధర్మపరిపాల
నం చేసుకుంటూ, సకల శత్రువులను జయిస్తూ, బహుకీర్తిసంపన్నులై వుండెను. ఇట్లు
కొన్ని సంవత్సరాలు గడచిన తర్వాత శ్రీ స్వామివారి గురువుల వారు కాశీలో వుండి కర్ణ
11 కాట్లుట్టు వుండుత మశిష్యుడైన ఈ విద్యారణ్యస్వాముల వారి యొక్క వృత్తాంతం యావ
త్తు విని, ఈయన అధికారము, ఈయన యొక్క సామర్థ్యమున్ను, ఈయన యొక్క విద్యాను
న్ను, ఈయన పూర్వం వున్న రీతిన్ని, ఇంత ఆలోచన చేసి యేమిరా ఈ సన్యాసి అయినన్ని
తనికి ఈ అధికారం గా వలసినదేమి, ఈయన అన్యాయముగా సంసారములో బద్ధుడై శ్రీ
భ్రమల్భ్రష్టుడై పోతాడు అని బహుదయులు గాబి ఈ వి స్వర్గమందు వుండే లప్పుడు తమశి
ష్యులను యవరిని పంపించినా ఆయన దర్శనం దొరుకదు, అని శ్రీ గురువు వస్తున్నా...

త్వరగా విజయనగరానకు వచ్చిరి. స్వామి వారి దర్శనం కాక అయిదారు నెలలు కాచినారు.

ఇట్లా వుంటగా మరి కొన్ని దినములకు విరూపాక్షేశ్వరు నిదర్శనార్థమై
శ్రీస్వామి వారు వచ్చిరి. ఆ కాలమందు ఈ గురుస్వాముల వారున్ను విరూపాక్షేశ్వరస్థలంలో
కపోయి ఆ స్వామి వారి లోకూడ వుండే చతురంగబలమున్ను ఆ వైభవమున్ను చూచిత
నలో తాను మహోత్సవాన్ని పొందిరి ఆకాలమందు కొందరు బ్రాహ్మణ్ణుల ముఖాంతరంగా శ్రీ
స్వామి వారి లో మీ గురుస్వాముల వారు మీ దర్శనార్థం కాచుకొని వున్నారని శ్రుతం
చేయమనిచెప్పిరి. ఆ సమాచారం బ్రాహ్మణులు చెప్పంగా శ్రీస్వామి వారున్ను విని వారువు
న్ను లోపలికి వచ్చి వారికి గురువందనాదులు చేసి వారిని వెంటబెట్టుకొని ఆ గుళ్లోకి వచ్చి
తాను కూర్చుండే నవరత్న ఖచితమైన సింహాసనమందు కూర్చుండుమని విజ్ఞా
14 పన చేసే వరకు వారు ఆ సింహాసనమందు కూర్చుండక భూమియందే ఉత్తరీయం వేసు
కొని కూర్చుండిరి. అప్పుడు స్వామి వారు చూచి మీరు యెందుకు గురుస్వాముల వారు. ఆ-
... ఉన్నతాసనమందు కూర్చుండేటందుకు యోగ్యులే. అక్కడ దానియందు కూర్చుం
డక కింద కూర్చుండ వలసిన నిమిత్తం యేమి. ఆ వయినం మాకు తెలియచేయవలెనని
అడిగినందుకు. ఆ గురుస్వాముల వారున్ను సన్యాసులైన వారికి రాజాసనం యోగ్యం కాదు మ
నము కూర్చుండవలసి విధ భూసనం ముఖ్యమైన వాటియందే కాని మరి వక దానియందు కూ
ర్చుండకూడదు. గనుక ఇక్కడ కింద కూర్చున్నాను. అని ఈప్రకారం గా ఉత్తరం చెప్పెను.

అవతల శ్రీస్వామి వారున్ను గురుస్వాముల వారి లో మీరు వచ్చిన నిమి
త్తం యేమో అది ఆజ్ఞాపిస్తే మీకు యింత పదార్థము కావలసినది ఇప్పిస్తాను. ఇది గాక ఇంకా
గ్రామములు ముఖ్యమైనవి యేమి కావలెనన్నా అది అంతా ఇప్పిస్తున్నాను అని చెప్పగా గనుక గు
రుస్వాముల వారున్ను బహుయిన్ని యివకు ఇపుడే రాజ్యము [illegible]

న ప్రభువును అనేటువంటి వరకులాం వచ్చెనే. ఇక మీరు ఏమేమి యోచనలేయనకు
లోచునో. సన్యాసాశ్రమమందు వుండేవారికి కేవలం భగవంతున్ని ధ్యానంచేస్తూ వుండవలసినది,
ఇదిగాక ఈ సన్యాసాశ్రమమందు గృహస్థులు చేయవలసిన రాజ్యాధికారం వస్తే ఈయన
యట్లు కరుతారో. అని యోచన చేసి అప్పుడు శ్రీస్వామివారిని పిలిచి నేను పదార్థాలను
19. సు అంతా విడిచిపెట్టి వుండేటప్పుడు నాకు యేమి కావలసి వున్నది॥

నీవు ఉత్తమాశ్రమాన్ని స్వీకరించి ఈ గృహస్థాశ్రమమందున తీసేటటు
వంటి కార్యములను చేస్తూ వునా వని విని నీవు యే దారి మిద్దె మీద యెక్కినవారు దిగువ
పడ్డ న్యాయంగా ఉత్తమాశ్రమమందు వుండే నీకు ఈ సాంసారిక ధర్మములు వచ్చినందున
చాలా వ్యసనమైనది నన్ను మళ్లీ ఆ సన్యాసాశ్రమ ధర్మాలను నీచేత నడిపించేటందుకు నిన్ను
కూడా వెంటబెట్టుకొని పోవలెనని వచ్చినాను. నీవు సన్యాసివి, ఈ రాజ్యము సంసారమందు
వుండేవారికిగాని ఇ శాస్త్రము ధర్మాలు కావు. నీవు నేను సన్యాసిని, ఈ రాజ్యం నాకు వద్దే
దని నీవు వారితో చెప్పినా నీతో కూడా రానియ్యరు. కాబట్టి వీరితో చెప్పకనే పోదాము రా
మ్మని పిలిచె. నను ఆ మాట విని స్వామివారు నన్నేను యేమి చేసేది. యన్నివిధాలుగాను
వ్వంచుకున్న నన్ను విడువ వేదు. అమ్మవారు ప్రసన్నులై నీవు ఈ అధికారాన్ని తమ్మ
దేవరాయనికి ఇచ్చి నీవు సాక్షిగా వుంటే నీకు పరలోక హాని లేదు. నీవు తప్పించుకోవలెనని
యెంత తపస్సు చేసినా నిన్ను విడువదు. అని శ్రీ ప్రకారంగా చెప్పెగనుక ఇది నాకు యె
ట్లు తప్పుతున్నది. భగవదాజ్ఞ వకరు తప్పించగలరా. ఇది నాకు అనుభవించి తీరవలెన
ని చెప్పితే అప్పుడు గురుస్వాములవారు చూతాము. భగవదాజ్ఞ యట్లా తప్పదో నవునా
లో కూడ రాని న్ను వెంటబెట్టుకొని పోతాను. అని చెప్పితే మంచిదని స్వామివారు ఆ
దినం విరూపాక్షేశ్వరుని యొక్క దేవాలయమందే నిలిచిరి. నాటిం దినం అర్ధరా

౨౦ వేళవేచి గురుస్వాముల వారితో కూడ తర్లిపోయి విజయనగరానకు నాలుగు ఘడియల దూరం వచ్చే వరకు నడవలేక బహుప్రయాసపడి నిలిచిరి. బహుదూరం అవుతూవున్నదని చెప్పిరి. అప్పుడు గురుస్వాముల వారు నన్ను ఈయన బహుసుకుమారి నడువలేడు. అందుచేత నుఈయన శ్రమ పడుతూ న్నాడని నీవు ఇక్కడ కూర్చుండి వుంటే దాహానికి ఉదకం నేను తీసుకొని వస్తాను. అని చెప్పి ఆయన ఉదకం వుండే చోటికి పోయినాడు॥ —

ఇంతలో దక్షిణదేశపు రాజు శ్రీస్వామి వారి దర్శనార్థమై వస్తూవు నడువలేక లో షపోయి యక్కడ కూర్చున్నారో ఆస్థలంలోకి వచ్చి చూచే వరకు తమ ప్రభువు అయిన శ్రీస్వామి వారు ఇక్కడ వున్నారు అని తాను రథము గుర్రాల నుంచి దిగి వారి దగ్గరికి వచ్చి వారికి సకల మర్యాదలు చేసి రథము గుర్రములను తాము దిగిన స్థలానకు చుట్టూరు వుంచి చతురంగసేనను ఆ స్థలమందు వుంచి యవరూ రాకుండా దిట్టం చేసి స్వామి వారితో మీరు ప్రభువులే, ఈ ప్రకారం ఏకదేశంగా వంటరిగా వస్తారా అని చెప్ప వారికి డేరాలు వేయించి తాను వుండవలసిన స్థలమందు స్వామి వారిని వుంచి విజయనగరానకు చెప్ప పంపించి తిమ్మదేవరాయలుకు స్వామి వారు ఇక్కడ వుండేది తెలిసిట్టుగా [illegible]సే వరకు తిమ్మదేవరాయలు చతురంగసేనతో కూడ స్వామి వారి వద్దకు వచ్చేను సకల మర్యాదలు చేసి స్వామీ మీరు ఈ ప్రకారంగా రావలసిన నిమిత్తం

౨౧ ఏమి అని అడిగితే శ్రీస్వామి వారు వృత్తాంతం చెప్పిరి. మా గురుస్వాముల వారు నన్ను ఇక్కడ వుంచకుండా వెంటబెట్టుకొని పోవలెనని వచ్చిన నన్ను రమ్మని పిలిచిరి. నేనున్ను గురువుల ఆజ్ఞ ప్రకారం ఇక్కడికి వస్తిని, వచ్చే వరకు నాకు శరీరం పరవశమై పోయి బహుయాసపడ్డా విస్తారం దాహమయ్యే వరకు మా గురుస్వాముల వారు నీవు ఇక్కడ వుండు నీకు తాగేటందుకు ఉదకం తీసుకొని వస్తామని చెప్పి పోయిరి॥

ఇంతలో దక్షిణదేశపు రాజు వచ్చెను, ఆ విశేషప్రకారం చాటి చెప్పెరి, అప్పుడు తిమ్మదేవరాయలు స్వామివారి పాదములు పట్టుకొని తమకు రాజ్యసంబంధమయేమి వున్నది. మీరు సన్యాసులు మీరు యెక్కడికి పోయిన తపస్సు చేస్తూ భగవంతున్ని ధ్యానం-చేస్తూనే సదా వుండవలసినది, అందుకు ఇది విరూపాక్షేశ్వరుని యొక్క క్షేత్రం, ఇక్కడనే భగవంతున్ని ధ్యానం చేస్తూ వుండవచ్చును, అని బహు ప్రార్థన చేసినప్పుడు కన్నడ గురు వాక్యాన్ని అతిక్రమించినట్లు అవుతున్నదే అని అంగీకరించక పోయినా వరకు అప్పుడు తిమ్మదేవరాయలు తమరు ఇక్కడ వుంటే నా ఆత్మ సుఖమందు వుంటూన్నాను, వేరే దేశమున్న ప్రయాసించి పోతూన్నానని బహు నిర్బంధం చాటి చెప్పినందుక అప్పుడు స్వామివారు స్వామి మన తప్పించుకుంటే ఇక సదాజ్ఞ తప్పునా అని నిశ్చయించుకొని తిమ్మదేవరాయలు విజ్ఞాపన చేసుకున్న మాటలు అంగీకరించిరి. హరి

వారి గురుస్వాముల వారున్న ఉదకం వుండే చోటికి పోయిరి ఉదకం తీసుకొని వచ్చే వరకు శ్రీస్వామివారు వుండే స్థలానకు చుట్టూ రెండు ఫర్లాంగుల దూ
22. రం వేరే ఆ చుట్టు కోసం గబలం నిండి వుండెను. అది చూచి చాలా సంతోషపడి అప్పుడు వారికి వకటి తోచెను. మనము ఇక్కడ నిలిచిన ప్రదేశమందు ఇన్ని వైభవాలుగా నడిచెగదా. యేనుగులు నిండి వుండెగదా, ఈ యేనుగులు నిండిన పేరు పెట్టి పట్టణము కట్టించవలెనని యోచన చేసి అప్పుడు తిమ్మదేవరాయలను పిలిపించి ఈ స్థలమందు పట్టణం కట్టించి ఈ పట్టణానకు కన్నడ మాటల చేతను ఆనెగొంది అనే పేరు పెట్టి యేనుగులు నిండి వుండెగదా. ఆంధ్రదేశభాషచేతను ఆనెగొంది అనే పేరు పెట్టి పట్టణం కట్టించుమని ఆజ్ఞాపించిరి. అప్పుడు తిమ్మదేవరాయలున్ను శ్రీస్వామి వారి ఆజ్ఞ ప్రకారం ఆ స్థలమందు పట్టణం కట్టించి ఆనెగొంది అనే పేరుపెట్టి అక్కడ బహు మందిని వుంచి వారు స్వామి వారి వెంట వచ్చిరి

విజయనగరంలో ప్రవేశించి స్వామివారిని పూర్వము వుండే మఠమందు వుంచి వారియొ
క్క ఆజ్ఞానుసారం వుండిరి. ఇట్లా పన్నెండు సంవత్సరాలు గడచెను. అవతల శ్రీస్వామివా
రున్ను సకలతీర్థ పర్యటన చేసి భగవత్స్వరూప సన్నిధ్యానం చేస్తూ ముక్తిని పొందిరి. —

తిమ్మదేవరాయలున్ను స్వామివారు సిద్ధులైన వెనుక బహుదినము
లు రాజ్యపాలనం చేసుకుంటూ వుండిరి. ఇట్లా వుండగా కొన్నిదినములకు శ్రీస్వామివా
రి అనుగ్రహం వల్ల ముప్పైరెండు రాజలక్షణాలతో కూడుకున్నటువంటి, చంద్ర
బింబం వంటి ఒక కుమారుడు పుట్టెను. అతనికి బుక్కదేవరాయలు అనే పేరు పెట్టి
బహుదినములు దేవబ్రాహ్మణులను పోషిస్తూ అనేక బ్రాహ్మణులకు అగ్రహారా
23 లు ఇచ్చి తామ్రశాసన దాన పత్రాలు వ్రాసి ఇచ్చి శ్రీ విరూపాక్షేశ్వర సన్నిధానమందు బుక్కదే
వరాయలు అనే కుమారునికి పట్టాభిషేకం చేసి దేవబ్రాహ్మణులను పరిపాలించమని చె
ప్పి అతడు స్వర్గానకు పోయెను. బుక్కదేవరాయలున్ను తమ తండ్రిగారు స్వర్గస్థులైన వె
నుక తండ్రిగారు చేసే ప్రకారం ఆజ్ఞ చేసినట్లో అదే ప్రకారం దేవబ్రాహ్మణులయందు తం
డ్రిగారికన్న అధికమైన భక్తి నివుంచి రాజ్యపరిపాలనం చేస్తూన్ను, సకలమైన రాజులను
జయించి వారిచేత నజరానులు తీసుకుంటూన్ను, సకలమైన రాజులకున్ను శిరోమణిగా వుం
డెను. ఆయన ఈ ప్రకారం రాజ్యం చేస్తూ వుండగా ఆ బుక్కదేవరాయలకు నృసింహదేవుడనే కుమా
రుడు పుట్టెను. ఆ చిన్నవాడు సాక్షాత్ శ్రీనృసింహావతారుడైనటువంటి భగవంతుడికి ఎన్ని శౌ
ర్యాది గుణములు కలవో అన్ని గుణములు ఆయనయందు వున్నవి. గనుక ఈయన ప్రత్య
క్షమైన నృసింహస్వామి అని ప్రజలు చెప్పుకుంటూ వత్తురు.

బుక్కదేవరాయలు కుమారుడు పుట్టిన వెనుక బహుదినములు రాజ్యం
చేసి నృసింహదేవరాయలకు రాజ్యం పరిపాలన చెయ్యమని ఆయన అర్పణం చేసి తా

క్షేశ్వరస్వామి నిధ్యానంచేస్తూ స్వర్గానకు పోయెను। క్రిష్ణం వార్యదేవరాయలున్ను ఆ విజయ
నగరమందు రాజ్యపరిపాలన చేస్తూ వున్న తమ తండ్రిగారు మే ప్రకారంగా ఆజ్ఞాపించిరో ఆప్ర
కారంగా దేవబ్రాహ్మణులయందు భక్తిని వుంచి అనేకమంది బ్రాహ్మణులకు అనేక అ
గ్రహారాలకు తామ్రశాసనదాన పత్రికలు వ్రాసి ఇచ్చి తండ్రిగారికంటె మరి క్రిష్ణం వార్యదేవ
రాయలు ఉత్తముడు అని ప్రజలచేత మెప్పుబడుతూను వున్న బహు దినములు విజయ
24- నగరమందే వుండెను, మరి కొన్ని దినములకు సకలదేశములను జయించి సకలకిరీటాధి
పతులచేత నమ్రతో కప్పము తీసుకొని వుండవలెనని శ్రీ విరూపాక్షేశ్వరుని దగ్గరికి వచ్చి ప్రార్థ
న చేసే వరకు అప్పుడు భగవంతుడు ప్రసన్నుడై దీవించి సకలదేశములున్ను జయించి సకలపు
ణ్యక్షేత్రాలయందున్ను, సకల ధర్మాలు చేసి స్వర్గమంతా వ్యాపించేటట్లు కీర్తిని సంపా
దించి బహుశ్రేయస్సుగా వుంటూ వున్నావని అనుగ్రహించెను కనుక అందుమీదట వార
హుత్తరమున హిమాలయమందు దిగ్విజయార్థమై తరలి దక్షిణాన సముద్రపర్యంతమున్నారో
వారున్న వుండేటటువంటి సకలమైన ప్రదేశములను కట్టుకొని ఆ దేశాలయందు వుండేట
టువంటి ప్రభువులు తమ యాజ్ఞలో వుండేటట్లు గాచేసుకొని ఆయా దేశానకు తగిన
ట్లుగా అర్థంబనం విస్తారంగా కూర్చుకొని కాంత విజయనగరానకు పంపించి కాంతకూ
డా పట్టించుకొని అక్కడనుంచి తూర్పుగా రామేశ్వరం తీర్థయాత్ర వచ్చు ఆదేశాలంతా క
ట్టుకొని రామేశ్వరస్థలమందు షోడశ మహాదానాలు చేసి బహుమంది బ్రాహ్మణులకు
తామ్ర, శాసనదాన పత్రములతోకూడ సర్వాగ్రహారాలున్ను ఇచ్చి ఆప్రకారం సకలపు
ణ్యక్షేత్రములయందు ధర్మంచేసెను। అటు తర్వాత చోళదేశపు రాజు పాండ్యరాజ వల్ల
దేశపు రాజును మధురాదేశప్రభువును వీరలను ... మ్లేచ్ఛప్రభువులను జయిం
25 చి అదివెంబడిగాని గంగాతీరం మట్టుకున్ను సకలదేశములను జయించి

చ్చుచేరెను. అక్కడ చోళదేశానకు కేవలం కావేరి దయచేతను, ఆ దేశము యెల్లా సకల విధ
ములఫలించేటందుకు యోగ్యమని బహు పుణ్యక్షేత్రమని అక్కడ కాలువలు తవ్వించి వెయ్యి
కాలువలు చేసి అవి శాశ్వతముగా వుండేటట్టుగా పంచలోహాలతోను కట్టులు వేయించి
ఆ శ్రీరంగనాయక సాన్నిధ్యమందున సకల ధర్మాలు చేసి రాయవేలూరికి వచ్చి తమ సంస్థా
నం శ్రీరంగానకు కంచికి సమీపముగా వుండవలెనని ఆ వేలూరికి కోటకట్టించి అందులో దివ్య
మైన ఇండ్లు కట్టించి అక్కడ తమ్ము,- ఆ నాడు దేశాలకు అంతా యేపరచి అక్కడ కొన్నిదిన
ములు ప్రభుత్వం చేస్తూ వుండి మరి కొన్ని దినములకు వేలూరికి ఉత్తరంగా వుండేటువం
టి చంద్రగిరి మీద ముందు కాలాంతరాలయందు శత్రువుల భయాలు వచ్చును సంపాదిం
చిన ద్రవ్యం వుంచేటందుకు యోగ్యమని ఆ చంద్రగిరి కొండమీద దుర్గంగా కోటకట్టించి అందు
లో తమకు వుండేటందుకు మహల్లు కట్టించి అందులో తమ సంపాదించిన ద్రవ్యమంతా
యావత్తు వుంచి అక్కడ దానియందు జాగ్రత్తగా వుండవలసినవారిని వుంచి విజయనగ
రంలోకి వచ్చి తమ ఇష్టదైవమైన విరూపాక్షేశ్వరుని దర్శనం చేసుకొని తరువాత ముత్తాత
లనాటి నుంచి నిశ్చయాభ్యుదయంగా వృద్ధి పొందించే తమ్ము మీద కటాక్షించి తూర్పు దేశపురాజు
లచేతను, దక్షిణదేశపురాజులచేతను, పశ్చిమదేశపురాజులచేతను, ఉత్తరదేశపురా-
జులచేతను వారి వారి అధికారాలకు తగ్గట్టుగా అర్ధింపన్నీ తీసుకుంటూ వున్న కిరీటప
తులైన ఆ రాజులచేతను మ్రొక్కులు వేయించుకుంటూ వున్నా సాక్షాత్ నృసింహస్వామి సదా
దేవతలచేతను, ఋషులచేతను, మనుష్యులచేతను పూజచేయబడుతూ వున్న రీతియ
న యీ ప్రకారం లోకమందు ప్రకాశిస్తూ వుండెను. ఆ ప్రకారంగానే ఈ నృసింహదేవరాయ
లున్న సకలమైనవారలచేతను సకల విధాల ప్రస్తుతం చేయబడుతూ వుండెను.—

ఆ నృసింహదేవరాయలకు తిప్పాంబా, నాగలాంబ అనే స్త్రీలు ఇద్దరు, వీ..

తాంబా అనే స్త్రీలు, ఈముగ్గురు భార్యలు లోకరాంత సకల సౌఖ్యాలు అనుభవిస్తూ [illegible] తిప్పాంబ అనే భార్యయందు వీరనృసింహదేవుడనేకుమారుడు పుట్టెను. నాగలాంబ అనే భార్యయందు సాళ్వౌఢ్య వంశతో కృష్ణరాయలు అనే పేరుపెట్టుకొని పుట్టెను.

ఓబాంబిక అనే భార్యయందు శ్రీరంగదేవరాయలు, అచ్యుతదేవరాయలు అనిన్నీ ఇద్దరుకుమారులు పుట్టిరి. వారు నలువురున్ను భగవత్తేజస్సుగలవారై, బహుధర్మాత్ములై, శౌర్యధైర్యాది గుణములుకలవారై వుండిరి. మరికొన్నిదినములకు ఆ నృసింహదేవరాయడు పెద్దకుమారుడైన వీరనృసింహదేవరాయలుకు పట్టాభిషేకంచేసి కృష్ణరాయలును పిలిపించి, వీరనృసింహదేవరాయనిచేత నప్పగించి ఈ కృష్ణరాయలు సాక్షాత్

౨౭ యాదవకులమందు అవతరించినటువంటి శ్రీకృష్ణులు ఈయన వంశమందు కృష్ణరాయలుగా పుట్టినాడు. సకలకార్యాలయందు ఇతన్ని కూడ వుంచుకొని వ్యవహారంచేస్తూ వుంటే నీకు బహుకీర్తి ప్రతిష్ఠ వస్తున్నది అని చెప్పి ఆయన విరూపాక్షేశ్వరుని దగ్గరికి వెళ్ళి అక్కడ సకలమైన దానధర్మాలు చేసి కాలాన్ని గడిపెను. అవతల వీరనృసింహదేవరాయలున్ను కొన్నిదినములు, ఈ కృష్ణదేవరాయలను దగ్గర వుంచుకొని తమ తండ్రిగారి యేమర్యాదను వ్యవహారంచేస్తూ వచ్చెనో ఆ ప్రకారం చేస్తూ వచ్చెను.

ఈ నృసింహదేవరాయలు వ్యవహారంచేసేటప్పుడు చిన్నవాడుగనుకమన్ను, సామర్థ్యం బాలనందు చేతనున్ను, పూర్వం తమ తండ్రిగారు జయించినటువంటి రాజులు అందరు మునుపు ఏమి ప్రకారం పన్ను ఇస్తూ వుండిరో ఆ ప్రకారం ఇవ్వక వీరిని ధిక్కరించి వుండిరి. మరికొన్నిదినములకు వీరనృసింహదేవరాయడు తమ తమ్ముడైన కృష్ణరాయలను పిలిచి మనకు సకలదేశంలో వుండే రాజులు అందరున్ను మునుపు బహు భృత్యులై మనకు ఇవ్వవలసిన పన్ను కానుకలున్ను ఇవి అంతా మన్ను ఇస్తూ వస్తూరు [illegible]

డు మనకు ఇయ్యవలసిన పన్ను కానుకలు అంతా మన్ను నిగ్రహించి ఇయ్యక, మనల లక్ష్య
చేయక మనమును పరితంత్రదారు బనాయుసంతారులుగనుక ఇచ్చినాము, ఇప్పుడు వారుచిన్నవా
ళ్లు, వారి నుంచి మనకు కావలసినది ఏమి అని ప్రకారం గావున్నారు.

వారిని మనము నిగ్రహించి తండ్రిగారికంటె యెక్కువగా ప్రతిష్ఠగా
వుండే వుండవలసినది. అదిగనుక శత్రువులను జయించేని మిత్తము చతురంగబలములతో
౧౮ కూడ దేశాంతరం వకరు పోవలసినది అగత్యం. ఈ తజ్ఞు మీదకూచుండి వ్యవహారం చూ
స్తూ మనలిద్దరిలో వకరు ఇక్కడ వుండవలసినది. కాగాని నన్ను ఇక్కడ వుంచి నేను శత్రు
వులను జయించి వస్తానని చెప్పితే, అప్పుడు కృష్ణరాయలు పేచి అంజలిబంధం చేసుకొని అన్న
గారినిపిలిచి మీరు నేను వుండేటప్పుడు ఇట్లా సేవలంబోధనచేయవలెను, మీరుఇక్కడ
వుండండి నేను పోయి సకల శత్రువులను జయించి సకలమైన రాజులచేత నన్ను కాను
కలు పట్టించుకొని తమ ఆజ్ఞలోకి వచ్చి వుంటానని చెప్పెను. అప్పుడు వీరనృసింహదేవరాయ
లు తమ తమ్ముని పిలిచి నీవు చిన్నవాడవు పదహారుసంవత్సరాలవాడవు అయినది. నీవు ఇపు
డు యుద్ధాలు చేసే సామర్థ్యం నీకు చాలదు. నీవు ఇక్కడ వుండు నేను పోయి వస్తానని యింత
చెప్పినా వినక తానే ప్రయాణమై చతురంగబలములతో కూడ సకలమైన ఆయుధాలు తీసుకొ
నితరలెను. అప్పుడు ఈ వీరనృసింహదేవరాయలు తమ తండ్రితో తమతో మనకృష్ణ
రాయడు సాక్షాత్ శ్రీకృష్ణులు ఇతని వల్ల సకల శ్రేయస్సు మనకు వస్తున్నదని చెప్పినాడుగనుక
ఆమాట జ్ఞాపకం తెచ్చుకొని మనస్సు సమాధానం చేసుకొని కృష్ణరాయలుకు అనుజ్ఞ ఇచ్చి పం
పెను. తాను సకలమైన దానధర్మాలు చేస్తూ దేవబ్రాహ్మణులయందు భక్తిగా రాజ్య
౨౦ పాలన చేస్తూ వుండెను. — కృష్ణదేవరాయలున్నూ తమకు ఇష్టదైవమైన విరూపాక్షేశ్వ
రుని దగ్గరికి పోయి ప్రార్థనచేసి శత్రువిజయార్థం తరలి సకలదేశములన్నూ

సకలమైన పుణ్యక్షేత్రాలయందు షోడశమహాదానాలు మొదలైన దానధర్మాలు చేసి తనకు పూర్వం తిరుగబడి వున్న రాజులచేత కానుకలు పట్టించుకొని మళ్లీ విజయనగరానకు వచ్చి అ న్నగారికి మైసూరు కృ-చేయించి తాను సకలన్యాయపాలనలు చేస్తూ వున్న అన్నగారి వెంకటప- జ్ఞానవశవర్తులలో వుండి, మరికొన్నిదినములకు ఆ వీరనృసింహం పెద్దరుదు కాలం సహా పానకు వచ్చినది తెలిసి కృష్ణరాయనికి అభిషేకం చేసి ఆయన ప్రభుత్వానకు పోయెను. -

అవతల కృష్ణరాయలు న్యాయపూర్వకముగా రాజ్యం విచారించుకుంటూ సకలమైన బ్రాహ్మణులను పోషిస్తూ సకల వినోదాలు చేస్తూ వున్నవుండెను. ఆయన దగ్గర బహుసమర్థులైనవారు మంత్రులలోకి అప్పాజి అనే మంత్రి వుండెను. ఆ అప్పాజికి రాజ్యభారం ఆయన అధీనం చేసి తాను సకలమైన విద్వాంసులను పిలిపించుకొని ప్రసంగాలు చేయిస్తూ సకల కావ్యనాటకాలంకారాలు మొదలైన గ్రంథాలు చేయిస్తూ వున్న, విద్వాంసులకు కవీశ్వరులకు వెయ్యిలో బహుమానాలు చేస్తూ వుండెను. కొన్ని దినములకు ఆయన దగ్గరికి కోటికన్యాదానం తాతాచార్యులు అనే శ్రీవైష్ణవుడు వచ్చి కృష్ణరాయల దర్శనం చేసుకొని ఆయన ప్రీతి విస్తారంగాను
౩౦ సాధించి ఆయనకు తమ వైష్ణవులయందు భక్తి పుట్టేటట్టుకుదురు ఆ ప్రకారం మోసపుచ్చి ఆయనను తనకు శిష్యునిగా చేసుకొని, స్మార్తులకు యిదివరకి ఆయన దగ్గర ప్రవేశం లేకుండా మన్ను చేసే వరకు సకలమైన దేశాలలో వుండే బ్రాహ్మణులకు యిదివరకి స్థితిగతులు వదలకపోయినవి. ఆ కాలమందు రాయవేలూరు దగ్గర విరించిపురమనే అగ్రహారమందు అప్పయ్యదీక్షితులనే బ్రాహ్మణుడు వుండెను. ఆయన బహు విద్వాంసులు, ఆయనకు పదహారు సంవత్సరాలు అయ్యేవరకు సకలమైన మతాలను ఖండించి వైష్ణవమతము ఖండించే నిమిత్తమై శైవమతాన్ని స్థాపన చేసి కంచిలో సర్వతీర్థమనే పుష్కరిణి గట్టున జయస్తంభం వేసి దిక్కులవుండే వైష్ణవులను వాదంలోను జయించి సకలమైన ఉపవంటి వాళ్లచేతను పండితసార్వభౌమ

డకోపేయపెట్టు కాని ఈప్రకారం విఠించి పురములో వుండెను.

ఈ సమాచారం విజయనగరములో వుండే బ్రాహ్మణులు, రాయలవారి పట్టణములో వుండే స్మార్తులు అందరు విని వారు ఈ తాతాచార్యులు అందరిని మోసగించి తమ శిష్యులను గా చేసుకొని స్మార్తం అనే పేరు మిలో లేకుండా చేసే టప్పుడు, అప్పయ్యదీక్షితుల గారిని వెంట బెట్టుకొని వచ్చి ఈమతాన్ని ఖండించి పూర్వం కృష్ణరాయల వారు యేప్రకారం సమబుద్ధిగా వుండిరో ఆప్రకారం చేయవలెనని ఆలోచన చేసి అప్పయ్యదీక్షితుల వారు వుండే
౩ విఠించి పురమనే అగ్రహారం లోకి వచ్చి అప్పయ్యదీక్షితుల వారి దర్శనం చేసుకొని తాతాచార్యులు చేసేదు మార్గాలు యావత్తు విజ్ఞాపన చేసే వరకు లోకమందు స్మార్తం అనే పేరు లేకుండా చేసినారని చెప్పిన మాట విన్నంతకు అప్పయ్యదీక్షితుల వారు అత్యాగ్రహం చేసి తమయొక్క శిష్యులను అందరిని పిలిపించుకొని మతఖండన సామర్థ్యమైనే సుగ్రంథాలు చేసి వుండేటప్పుడు, ఇతడుంగా తమాత్రమని యేనాటికి శిష్యులతో కూడా పుస్తకాలు మెద్ద మీద వేసుకొని తానుచ్ఛత్రచామరాదిసకల మర్యాదలతో కూడ పల్లకి యెక్కి కాని ప్రయాణమవుతూన్న తాతాచార్ల వారి పేరిటి నీవు యక్కడా మన్ను స్మార్తులు వైష్ణవులు ఇట్టువంటి మతాల వారికి యవ్వరికి మర్యాద లేకుండా నుచేసి-ఈమతాలను యవ్వరు సాధించే వారు లేరు. వైష్ణవ మతం ముందర ఇతర మతాలు యేవి పనికిరావు, అని బహు దినాలనుంచి రూపొందిస్తు నికి ఇక్కడ్డ వైనటువంటి వారి వంశమందు పుట్టినటువంటి కృష్ణరాయలుకు బుద్ధి మోసగించి నా ముందర యవడు వున్నాడని వున్నావు గదా, నీవు శమా తంత్రగారికి శిష్యుడవై నమ్ముల మొవని తలచక ం తపనిచేసినావు.

నేను నా శిష్యులతో కూడా కృష్ణరాయల సంస్థానానికి వచ్చినాను, నీయొక్క సామర్థ్యం యేమో అది చూపవలెనని పత్రిక వ్రాసి పంపించెను. ఈ సమాచారం [illegible]

ల వారు విని బహుమానం ఇచ్చి అప్పయ్యదీక్షితులవారు సాక్షాత్ శివావతారం వారి ముందర యీయ వ
రు నిర్వాహకం చేయనేరరు దీనికి యేమి ఆలోచన చేతాము అనుకొని కృష్ణరాయలవారి దగ్గరికి పోయి
32 విరించిపురమనే అగ్రహారములో అప్పయ్యదీక్షితులు అనే విద్వాంసులు వుండేవారు. వారు సాక్షా
త్ భగవదంశం కాని మరి వకటి కారు. యీ వైష్ణవమతాన్ని ఖండించే నిమిత్తమై శైవమతాన్ని వు
ద్ధరించేటందుకు భాష్యాది గ్రంథములు అనేకం చేసి సకలవైష్ణవులను ఖండించి బహుప్ర
బలంగా వున్నారు. ఇక్కడ వైష్ణవంగా వున్నదని విని యీ వైష్ణవమతాన్ని నిరసించి శైవమత
స్థాపన చేసే నిమిత్తమై వారు ఇక్కడికి వస్తూ వున్నారు. మీరు సన్నిధానికి వచ్చేలోగా ఆయన శై
వమతాన్ని స్థాపన చేస్తారు. వైష్ణవ మతాన్ని ఖండిస్తారు. ఆయన ముందర యీ వరు నిర్వాహ
కం చెయ్యనేరరు. ఆయన వస్తే ఆయనకు నేను మర్యాద చేయవలెను. అందుచేతను వారు మనవి
జయనగర సమీపానకు వచ్చి చెప్ప పంపింతురు.

వారు సమీపానకు రాకుండా యెట్లా వుత్తరాలు గడవవలెనో ఆ ప్ర
కారంగా గడిపి ఇక్కడికి రాకుండా చేస్తే క్షేమం. లేకపోతే నిర్వాహకం లేదని యీ ప్రకారంగా
చెప్పేవరకు కృష్ణరాయలవారున్ను తాతాచార్యుల వారితో మీరు యే ప్రకారంగా చెప్పితే ఆ
ప్రకారం చేస్తామని ధైర్యం చెప్పి ఇంటికి పంపించి ఇందుకు యేమి ఆలోచన చేతాము వారును
పోసేర్లు నా పానుత్ర వంశం మర్యాదకలవారు. వారు వస్తామని చెప్ప పంపిస్తే రావద్దని చెప్పే
33 దియటువంటిది, రమ్మని చెప్పితే తాతాచార్యుల మొదలైన వైష్ణవులు వారి ముందర ప్రత్యుత్త
రం చెప్పనేరరు. ఇందుకు భగవంతుడే మనకు సహాయం కావలసినది అని వరాల్కోట వాకిట్ల వుండే
టువంటి నాయకులకు తన ఆజ్ఞ వేసినది విద్వాంసులను రానియ్యవద్దని ఆజ్ఞ చేసి వూరకవుం
డెను. ఇంతలోనే అప్పయ్యదీక్షితులవారున్ను విజయనగర సమీపమందు వుండే గ్రామం
లోకి వచ్చి అక్కడ తనశిష్యులతో కూడ నిలిచి వకశిష్యుణ్ణి పట్టణములోకి ... కృష్ణ

రాయలవారి తోకి తాను వచ్చి ఇక్కడ వుండేటట్టు తెలియజేసి వారు అందుమీదట యీ
మీదుత్తరం చెప్పేటందుకు ఆ వర్తమానం తెలుసుకరమ్మని పంపించెను. అవతల శిష్యుడు పట్ట
ణములో కబోయి నాలుగు అయిదు దినములు మట్టుకు కనిపెట్టుతా నివున్నప్పటికిని-
లోపల తాతాచార్యులు అప్పయ్యదీక్షితులు వారు యెవరు చెప్పవచ్చినా ప్రభువు పర్యంతరం
కూస సమాచారం చేయవద్దని వాకిట వుండే ద్వారపాలకులతో చెప్పివున్నారు.

తనుక శిష్యుడు వచ్చి ద్వారమందు వుండేవారితో తన సమాచా
రం చెప్పమని యెంత చెప్పినా సున్ను ప్రభువుకు తెలియకుండా చేసినారు. ఆ శిష్యుడు ఆవూ
ళ్లో కృష్ణరాయలవారికి స్వతంత్రకాలమందు సంబాంగం చెప్పి బ్రాహ్మణ్ణి కనిపించుకానిత్తియ
సతో నేను అప్పయ్యదీక్షితులవారి శిష్యుణ్ణి. దీక్షితులవారు శిష్యులతో కూడ పట్టణము
దగ్గర వుండే గ్రామము చేరివున్నారు. నీవు కృష్ణరాయలవారితో దీక్షితులవారి శిష్యు
4 డు తమ దర్శనార్థము వచ్చి వున్నాడని మనవిచేసినాకు దర్శనం అయ్యేటట్టు చేస్తేగా
న్ని సంగతులు మాట్లాడి నేను దీక్షితులవారి సమీపానకు అని చెప్పితే ఆ బ్రాహ్మణుడు చెప్పి
నదైనం. ఇప్పుడు రాయలవారి దగ్గర స్వాతంత్ర్యం కల విద్వాంసులు యెవరు వచ్చినా సన్నుతిపు
న వారి దగ్గర ప్రవేశం అం టందుకు తాతాచార్యులు అందుకు విరోధం

అదిగాక దీక్షితులవారు మహాపెద్దలు వారికి చేయవలసిన మర్యాదలు ప్రభువు వుచ
కగా చేసుకొని చేయక కాగా కొన్ని దినములు సహవాసం చేస్తే అన్నికార్య భాగములు చక్కగా చే
వస్తువున్నది. నిన్ను సమయమైనప్పుడు వెంటపెట్టుతా నిపోయి దర్శనం చేయిస్తానన్నాను.
అని యీ ప్రకారం చెప్పే వరకు వారి శిష్యుడు కూస సమాచారం దీక్షితులవారితో మనవిచేసి అందుకు
వారు యీ మీదుత్తరం ఆజ్ఞాపిస్తారో ఆ ప్రకారం నడుచుకుందామని గ్రామంలోనుంచి బసచేసి చక్కగా దీక్షి
తులవారి సమీపానకు వచ్చి వారితో కూస సమాచారం యావత్తున్ను మనవిచేసేవరకు

రు మంచి పని. మనం ఇక్కడ వచ్చిన సమాచారం వారు విని మనలను పిలుపించక మర్యాదలుచే
యక వుంటే విధి యేమి శ్రేయస్సు వచ్చును. అందుచేత నువారే పిలిపిస్తారు. ఆవతల చే-
యవలసిన కార్యభారములు విచారింతామని యోచన చేసి అయినప్పటికి మనం వచ్చి-
3 న క్కడ వుండడము వకసారి వారికి తెలియజేసి వుంచాము. ఆవతల వారి తొందరగాను
లు తెలుసుకొని యోచన చేతామని తాను కృష్ణరాయలవారి పేరట నవ్య సకలశైవ నాటకసంస్థాలకు కూడా ప్రభువు. ఇదిగాక సకలదేశములలో వుండే విద్వాంసులు నాదగ్గరికి వత్తా-
రు. వారికి చేయవలసిన మర్యాదలు చేస్తే నాకు ప్రతిష్ఠానున్ను సకలశ్రేయస్సులున్ను కలుగుతు-
న్నది. ఇదిగాక నాకు తాతాచార్యులవారిని గురువుగా చేసుకొని తంత్రంగా తగాదిదా-
లనుంచి వుండే శైవమతాన్ని విడిచిపెట్టి వున్నప్పటికిన్ని, గొప్పసంస్థానానకు ప్రభువు అ-
యినప్పుడు బహుమంది విద్వాంసులు వస్తే వారియందు సమబుద్ధిగా వుండకపోతే యీ-
మత ద్వేషాదులచేతను, స్వవశులకు కూడా భంగము వచ్చును.

నేను మదరాసునందు ధర్మచారావరము అన్నవస్త్ర ధర్మశాలై వచ్చినవాళ్లకి తాను.
ఇచ్చును యేమి యంటే నాదగ్గర యెవరు యెవరు విద్వాంసులు వున్నారో వారు వైష్ణవమతా-
నకు యేమి యుక్తులు చెప్పగా రో ఆ దినవవనేనే ఇష్టం చేయి వున్నది. తాము నాకు మావంటి
వాళ్లకు దర్శనం ఇచ్చేదియుక్తమని యోచనత్తైన మమ్మును పిలుపించుకునేది. పేదాహా-
మ్మనిచె ప్పపంపించేది. ఇదిగాక తాతాచార్యులు నాకు గురువు అయినందుచేత దాత్ర్వాడు
కాని వేదశాస్త్రాలయందు దాత్ర్వాడు కాదు. శైవమైనం నాకు తెలియవలెనని పత్రిక వ్రాసిపం-
పించినాము. నీకు యిట్లా శ్రేయస్సు వచ్చునో అట్లా చేసుకునేది. ఆ నిశాప్రకారం శ్రీపత్రి-
క వ్రాసి తమసమీపమందు వుండే శిష్యులలో వకన్ని పిలిచి వారిచేత ఈ పత్రిక ఇచ్చి చదరా-
36 మధ్యాహ్నకాలమందు ప్రభువు యేకదేశంగా వుండేటప్పుడు నీ [illegible]

తీసుకొని ఇది తెప్పించి ధరియించి నీవు కృష్ణరాయల సమీపానకు పోతూవుంటేను రాజదూత
లు యెవరు చూచినాను నన్ను నిర్భయవరులు అని అ[illegible]గరు. నీవు ఆయన వుంటే అంతఃపురములో
కి పోయి ఆయన చేత పత్రిక ఇచ్చి [illegible]। తరువాత వలసిన ఉత్తరాలు నడిపి అక్కడ తాతాచా-
ర్యులు మొదలైన వారు యెవరు వచ్చినాను వారిలో మీరు విద్వాంసులయితే సభలో ప్రసంగం
చేసి జయస్తంభం వెయ్యవలసినది వాని విద్వాంసులను యెవనిరాకుండ చేసినా మీరు మాత్రం
విద్వాంసులవుదురా। కాంగా వేదశాస్త్రాలు వుండగా ఇది విడిచిపెట్టి మాట మాత్రం వచేతను య
వ్రతైనప్పమతాన్ని స్థాపనం చేసుకొనగలరా ఇది యుక్తము కాదని ఆయన తోను చెప్పిరమ్మ
ని ఆజ్ఞాపించి శిష్యుణ్ణి పంపించెను। ఆ శిష్యుడు దీక్షితుల వారి చేత అనుజ్ఞ తీసుకొని చన్న
గాపట్టణం ద్వారం దగ్గరికి పోయెను। ఆ కాలమందు కృష్ణరాయల వారు రామాయణ పారాయ
ణం చేస్తూవుండగా దీక్షితుల వారి యొక్క అనుగ్రహబలం చేతను ద్వారమందుని రోధం
లేక నిత్యం ప్రభువు దగ్గరికి పొయ్యేవారికి యెం[illegible] స్వాతంత్ర్యమో అంత స్వాతంత్ర్యంగా పో-
యి ప్రభువు దగ్గర కూర్చుండి ఆ శిష్యుడున పత్రికాను మంత్రాక్షతలు రెండున్ను ఇచ్చెను।
27. కృష్ణరాయల వారు ఆ పత్రిక పుచ్చుకొని మంత్రాక్షతలు శిరస్సున ధరియించు
కొని ఆ పత్రిక చూచుకొని దీక్షితుల వారి శిష్యునికి మర్యాద చేసి కూర్చుండపెట్ట-- విభూ
తి రుద్రాక్షలు ధరించిన బ్రాహ్మణ్ణి చూచి కృష్ణరాయల వారు చేసిన మర్యాదను చూచి ఆ వాలు
మూరు కాని తాగిన వారికి యేమి ప్రకారంగా వుండునో తాతాచార్యుల వారికిన్ని ఆ ప్రకారంగా
వుండెను। అవతల రామాయణ పారాయణం అయిన వెనక తాతాచార్యుల వారిని పిలి
చి విద్వాంసుల మం[illegible] నాసం స్థానా వకుబ వారు అగ్రేయుస్సు వచ్చేటట్టుగా వున్నది। దీక్షితుల
వారు శిష్యుల తో కూడ పట్టణ సమీపమందు వుండి వారు మన దగ్గరికి యెన్ని మాట్లు చెప్పను
పించినా ఆ సమాచారం మాకు తెలియకుండా చేస్తిరి। [illegible]

య వేళాని ఈప్రకారంచేతురా। సంస్థానాలలో వుండేటటువంటి పెద్దలు విద్వాంసులు వస్తే
వారికి మీవంటి వారికి తెలియకపోయినా మాచేత మర్యాదలు చేయించవలసినది. నానాదే
శ్ములవారు మాదగ్గరికి వచ్చినప్పుడు వారికి చేయవలసిన మర్యాదలు చేసి వారితో వివాదం
గా వుండేది క్షేమం వంటిది. అని కృష్ణరాయలవారు ఈప్రకారం గాచెప్పి తమదగ్గర సకలవ్య
వహారాలు చేసే అప్పాజీని పిలిచి నీవు ఈదినం సాయంకాలం వారిదగ్గరికి పోయి తమరు వచ్చి
నసమాచారం మాకు తెలియక వున్నందున ఆలస్యమైనది. రేపటిదినం ప్రాతఃకాలమందు
34- కూడా వుంటే వెంటబెట్టుకొరమ్మని చెప్పినారని వారితో ప్రస్తుతం చేసి వారిని వెంటబెట్టుకొర
మ్మని చెప్పెను. అవతల దేశ్ములవారికి ప్పట్లో పిలిచి మీదేశ్ములవారి దగ్గరికి పోయి ఇక్కడి
దిసమాచారములు వారితో చెప్పి . . . . రాయమని చెప్పి అనుజ్ఞ ఇచ్చి బహుమతిగా
పంపించే వరకు ఆ భిక్షువుడు దేశ్ములవారి సమీపానకు వచ్చి అక్కడనది చినతూటలు-
యావత్తు చెప్పెను. అనంతరం వారు బహుసంతోషంగా వుంటిరి. -

అక్కడ కృష్ణరాయలవారి దగ్గర యక్కడివారు అక్కడివేచి పోయి
నవెనుక ఏకదేశమందు తాతాచార్యులుం కృష్ణరాయలవారితో దేశ్ములవారు తమద
గ్గరికి వస్తే వారు వైష్ణవమతం స్థాపనచేసేది యథార్థము. వారి మంత్రం యెవరును విచారం
చేయవేరు. ఆయన వస్తే ఆయన మాటలు విన్నప్పటికిన్ని మీరు యథాస్థితిగానే యందు
విశ్వాసం వుంచవలెనని బహువిధాలగా చెప్పకానెను. రాయలు బహుప్రమాణ్యముతోనే
నుకవారు వచ్చినప్పటికిన్ని పూర్వం మీయందు యేప్రకారం మర్యాదగ నడిపిస్తూ వున్నానో ఆ
ప్రకారమే నడుపుకుంటూ వున్నానని అభయప్రదానం చేసెను. అప్పాజీన్ని కృష్ణరాయలవా
రి ఆజ్ఞ ఇచ్చినవల్ల ఆదినం సాయంకాలమందు అప్పయ్య దేశ్ములవారి సమీపానకు వచ్చి ద
ర్శనం చేసుకొని తమరు ఇక్కడికి విజయం చేసిన సమాచారము [illegible] –

అందుచేత నున్ను ఆలస్యమైనది. ఇంతటికి మాయందు యేమి అపరాధం డు స్నానానిష్ఠ వుంచేయవల
సినదని ఈప్రకారం చెప్పేవరకు దీక్షితులవారు బాలింతరూపం లోను పడుకున్నవారై నాటిది
నం అప్పాజీ లోకూడ వుండి మర్నాడు వుష:కాలమందు వేచి సంధ్యావందనాది కార్యములంత్యా
చేసుకొని తమ వుర్సాదలలో కూడ పండిత సార్వభౌమ ముదు ఛత్రాన్ని వింజామరలు వేసుకొని
చక్రా విజయనగరంలో ప్రవేశించి రాయలవారికి చెప్పపంపించే వరకు రాయల
వారున్ను వారి దర్శనార్థమై కావలసిన వస్తువులను తీసుకొని వారికి యెదురుగా వచ్చి దో
వలో వారి దర్శనం చేసుకొని కూడ వెంటబెట్టుకొని పోయి వకప్రదేశమందు విడిది యూపిరా
రికి అక్కడ కావలసిన వడుపబారాలంతా సిద్ధం చేసి తమ యొక్క ఇంటికి వచ్చినను.—

మరునాడు ప్రాత:కాలమందు కృష్ణరాయలవారు అప్పాజీని, తిమ్మాటు
రా మొక్కష్ణమ్మ మొదలైన పెద్ద మనుష్యులను పంపించి అప్పయ్యదీక్షితులవారిని వెంటబెట్టు
కొరమ్మని పంపించెను. అప్పాజీ మొదలైనవారందరున్ను దీక్షితులవారి దగ్గరకు వచ్చేవరకు
అగ్నిహోత్రాలు చేసుకొని జపం చేసుకుంటూ వుండిరి. అపుడు అప్పాజీ కృష్ణరాయలవా
రు ఇంటిదాకా దయచేసి దర్శనం ఇప్పించుమని తమతో ప్రస్తుతం చేసి వెంటబెట్టుకొనిర-
మ్మని చెప్పినారు గనుక వచ్చినాము. అంతపర్యంతమున్ను విజయం చేయవలసినదని చెప్పేవర
కు అప్పయ్యదీక్షితులవారున్ను ఆప్రకారమే దర్శనానకు తమ శిష్యులతో కూడ పూర్వమర్యా
దలతో కూడ రాజద్వారం దగ్గరికి పోయిరి. రాయలవారున్ను ద్వారం దగ్గరికి యెదురుగా
వచ్చి నమస్కారం చేసి తోడా వెంటబెట్టుకొని సభలోకి వచ్చిరి.

అప్పయ్యదీక్షితులవారు సభలోకి వచ్చే వరకు, వారి యొక్క తేజస్సు చే
తను తాతాచార్యులున్ను లేచి మర్యాద చేసి వారికి తాను కూర్చున్న ఉన్నతాసనమున్ను యిచ్చి
తనకు యోగ్యమైన ఆసనం మీద కూర్చుండెను. అప్పయ్యదీక్షితులవారు [illegible]

తగినట్టుగా కొంత సేపు ప్రసంగం చేసి నాటి దినం తమ రుదిగి వుండే విడిది స్థలానకు అనుజ్ఞ తీసుకొని వచ్చెను. మరునాడు రాయుల వారి నామతీర్థం వేళకు ఆ పుణ్యదీక్షితుల వారున్ను తాతాచార్యులు మొదలైన శ్రీ వైష్ణవులున్ను అందరున్ను వచ్చి కూర్చుండిరి.

ఆ పుడు తాతాచార్యులు రాయుల వారితో ఆ పుణ్యదీక్షితుల వారు శైవ మతాన్ని స్థాపన చేసి మన వైష్ణవ మతాన్ని ఖండించ వారవి విన్నాము గదా, ఈ దినం-వారికి మాకు కొంత సేపు ప్రసంగం గడవ వలసి వున్నది. మీరు మధ్యస్థంగా యెదుటి వారు మిత్తం వెయ్యకుండా జాగ్రత్తంగా వుండవలెనని చెప్పుతూ నున్న శైవ మతాన్ని ఖండన చేస్తానని రాయుల వారితో చెప్పి ప్రసంగం చేసే టందుకు ఆరంభం చేసెను. ఆ పతలదీక్షితుల వారున్ను తాతాచార్యుల తో కూడ వారికి వారై ప్రసంగానికి వచ్చినపుడు మరమంచి పని ఆని చెప్పి ప్రసంగం చేసి తాతాచార్యుల రాయుల వారికి గురువు అనిపించుకొని వి-
౪౧ ద్వత్తుయందు దీక్షితుల వారికి తాతాచార్యుల వారికి యేమనకు దోమకు యెట్లాగుంతరం వుండునో ఆ ప్రకారంగా వుండెను. ఆ ప్రకారం నాలుగు ఘడియలు ప్రసంగం చేసే వరకు తాతాచార్యులకు ఉత్తరం చెప్పేటందుకు సమర్థత చాలక పోయెను. సింహాం నదా విజృంభించినట్టు ఆ కడ వుండే విద్వాంసులైన వైష్ణవులను అందరిని జయించి శైవ మతాన్ని స్థాపన చేసి వైష్ణవ మతాన్ని నిర్వాంచి వేసెను. యెవరు ఉత్తరం చెప్పే వారు లేక పోయిరి. ఆ కాలమందు దీక్షితుల వారికి అత్యాన్త ప్రాంచేతను తాతాచార్యులు మొదలైన పెండ్లు వేద మార్గాన్ని విడిచి పెట్టి స్త్రీ శూద్రులు ని మిత్తంమై వచ్చిన టువంటి పాటలు మొదలైన వాట్లను వేదాన్ని చదివినట్టుగా చదివి సకలమైన సదాచార సంపన్నులైన బ్రాహ్మణులను వేద మార్గమందు వుండకుండా వాండ్లను మోస పుచ్చి వేదబాహ్యమార్గమందు ఆ రీచే లీలో వైకుంఠం చూపినట్టుగా మున్ను శారది వి

మిరిచెట్లు మొలిపించి అదిరాయలు పండ్లు కాచి ఆ పండ్లు కోసి దగ్గర నిలుపుకొనే వారికి భ
క్షించ నిస్తే అప్పుడు ఆ పండ్లు భక్షించిన వారికి యెట్లా యదార్థం తెలుసునో ఆ ప్రకారం బహు
మందిని మోసపుచ్చి ఆ ప్రకారం తానే ప్రవృత్తి చేసినా అనిమిష వరకు కోపం నిలవక పోయెను
నిలవక పోయేవరకు అప్పుడు రాయలవారికి బహు భయం దీక్షితులవారికి
కోపం నిలువక పోయెనే వాని కోపం నిలిస్తేనే మన సంస్థానంలో వుండేవారికి క్షేమం లేక
పోతే భస్మమై పోదురే అని తాను మంత్రులతో కూడ పాదాల మీద పడి మాకు
అభయప్రదానం తమరు ఇస్తేనే కాని తీరదని ప్రార్థన చేసేవరకు దీక్షితులవారు
కోపాన్ని నిలిపి రాయలవారికి అభయప్రదానం చేసిరి. [illegible]

అప్పుడు రాయలవారు దీక్షితులవారితో తాతాచార్యులు
మాకు గురువులు అని బహు ప్రతిష్ఠ గలిగి మీ వంటి పెద్దల చేత మర్యాదగా వుండి
రి. వారు యథాస్థితిగా మా వద్ద వుండేటట్లుగా అనుగ్రహం చేస్తే వారు వుంటారు.
కొదువ యెటువంటి ప్రాజాపత్యాలకు వారు రావలసినది లేదని రాయలు విస్తారం ప్రా
ర్థించుకునే వరకు దీక్షితులవారున్ను రాయల చేతను స్వాతంత్ర్యాలు మొదలైనవి ఉంచి
మతాలయందు తాతాచార్యులు రాయలవారి దగ్గర చేరక ముందే ప్రకారం సకలమై
న మతాల వారికి యందు మర్యాదలు యెట్లా నడుచునో ఆ ప్రకారం నడిపించేటట్లు
గా ప్రతిజ్ఞ చేయించి తాతాచార్యుల వారి చేతనున్ను ఆ ప్రకారం నడుచుకునేటట్లు
ట్టు నిష్కర్ష చేయించి వారికి యప్పటి వలెనే రాయల దగ్గర వుండేటట్లు నిష్కర్ష చే
[illegible] సి తమ విడిదికి వచ్చిరి. అది మొదలుకొని తాతాచార్యులకు దీక్షితులవారి యందు
బహు ద్వేషం పుట్టెను. మరునాడు దీక్షితులవారు రాయలవారి నామ తీర్థకాలము
13. దు వచ్చి కొంత సేపు మాట్లాడుతూ వుండి రాయలవారితో నే మరచి పవని ...

ఆనుజ్ఞ ఇస్తే మా స్థలానకు పోతూ వున్నాము అని ఈ ప్రకారంగా చెప్పిరి. అపుడు రాయలవారు
నన్ను మా సంస్థానం మెన్నిది నాలు వుంటు ఉన్నదో అన్ని దినాలు మీరు ఇక్కడనే వుండవలసినది గ
దిగాక నేను యెక్కడికి పోయినా నా కూడానే మీరు వుండవలసినది అని ఈ ప్రకారంబు
వారు ప్రార్థన చేసి నిల్పెను. అది మొదలు కాని వారి యందు బహు మర్యాదగా నడుపుచు
వచ్చెను. తమ యొక్కడి వ్యవహారాలకు వారి చేత అనుజ్ఞ తీసుకొని కార్యాలు చక్కపెడు-
తూ వుండును. ఈ ప్రకారం రాయలవారు దీక్షితుల వారి యందు మర్యాద చేస్తే, తాతాచా
ర్యులకు వారి యందు బహు అసూయ పుట్టి అది మొదలు కాని వారి యందు రాయలవా
రికి యెట్లా అసూయ పుట్టునో ఆ ప్రకారంగా చెపుతూ వచ్చును. యెంత చెప్పినప్పటికిన్ని
వారు మహానుభావులగనుక వారి యందు రాయలకు యేమి యెడ్డా భావము గాలేదు.

రాయల వారికి తాతాచార్యుల యందు అతిస్నేహం చేసినందు చేత
ను మర్యాద కాని వారి యందు వుండే మర్యాద లేదు. గనుక తాతాచార్యులు యేమి చెప్పుతూ
వచ్చినప్పటికి ఆదిసాగక పోతూ వచ్చెను. ఇట్లా వుండగా వకనాడు చీనాదేశము నుంచిన్ని
దివ్యమైన వస్త్రాలు వెయ్యేసి వరహాలు చేసే రెండు వస్త్రాలు వచ్చినవి. ఆ వస్త్రాలు తీసుకొ
44 ని ఇవి రెండున్ని పెద్దలకు ఇయ్యవలసినది గాని మనం ధరించరాదు. ఇందులో దీక్షితు
ల వారికి వక వస్త్రం, తాతాచార్యుల వారికి వక వస్త్రం ఇయ్యవలెనని యోచన చేసి
వుంచిరి. ఈ సమాచారం తాతాచార్యులు విని రాయల వారితో దీక్షితుల వారికి యేమి-
యెక్కువ వస్తువులు ఇచ్చినప్పటికి సాయంకాలమందు అగ్నిహోత్రములో వేయుమంచే
